# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారించండి



హైదరాబాద్, డిసెంబర్20వుదయం (ప్రతినిధి): రాష్ట్రం లో గత పది రోజు ల నుండి విధుల భహిష్కరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్న చౌక్ దగ్గర న్యాయమైన సమస్య లపై ధర్న చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు సమస్య లు పరిష్కారం చెయ్యలని తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పాద్య నాగేశ్వరరావు డిమాండ్ చేసారు.సమగ్ర శిక్ష ఉద్యోగులుగత పన్నెండు సంవత్సరాలనుంచి చాలి చాలాని వేతనాలతో పనిచేస్తున్నారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తీవ్రమైన శ్రమ దోపిడీకి గురౌతున్నారనీ అన్నారు,మానసిక వత్తడికి గురి అవుతూ చాలి చాలాని వేతనాలతో కుటుంబం పోషణ భారంగా మారి తీవ్రమైన ఆర్దిక ఇబ్బందులకు గురై ఆర్దికంగా అప్పులపాలై జీవితం లో ఎన్నో కోల్పోవడం జరిగిందని,ఎప్పటికైనా ఉద్యోగం రెగ్యులర్ అవుతుందేమో అని ఆశ తో జీవిస్తున్నారని, ప్రభుత్వం ఉ ద్యోగులపై కనికరం లేకుండా శ్రమదోపిడి చేస్తుందనీ ఇంకా చాలా మంది ఉద్యోగులు మానసికముగా కృంగిపోయి హృదయ సంబంధిత వ్యాదుతో మరణించడం జరిగింది అని, ప్రతిరోజు పాఠశాల సందర్శణ చేసే సమయంలో యాక్సిడెంట్ జరిగి ప్రాణాలు కోల్పోయిన సందర్బాలు ఉన్నాయని,వారి కుటుంబాలకు కనీసం పలకరించే నాధుడే లేడు అని ప్రభుత్వం నుండి చిల్లిగవ్వకూడా అందడం లేదు అని వాపోయారు, చనిపోయిన కుటుంబాల లో అర్హత కలిగిన కుటుంబ సభ్యులకు జాబ్ ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం అని సుప్రీం కోర్టు తీర్పు ఉన్న వాటిని అమలు చెయలి, విద్యాశాఖ లో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనంచేసి వారిని రెగ్యులర్ చెయ్యాలి,సుధుర ప్రాంతాల నుంచి ఎన్నో వ్యయ ప్రాయసాలతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు జిల్లా లో మరియు ఇతర జిల్లాల్లో ఖాళీగా ఉన్న చోట బదిలీలు చెపట్టలని,ప్రభుత్వ నియామకాల్లో వెటేజ్ ఇవ్వాలి,

ప్రతిఒక్క ఉద్యోగికి హెల్త్ కార్డులు మాంజురు చెయ్యాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో పుల్లారావు,రాంబాబు పాల్గొన్నారు .

# సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చేయాలి

## .సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు మద్దతు




పెద్దవంగర, డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి):జిల్లా కేంద్రం లో గత 12 రోజులు గా తమ న్యాయమైన డిమాండ్స్ తీర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీపీటీఫ్ మండల శాఖ తరుపున మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా టీపీటీఫ్ నాయకులు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్ట్ ఆదేశాల ను అమలు చేయకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు... సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, విద్యా రంగం లో క్రియాశీల పాత్ర ఫోషిస్తున్నా కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్యక్రమం లో టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిల్లర్ సోమారపు ఐలయ్య, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళాల శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, సంతోష్, నిరంజన్, రమాదేవి, కరుణ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసిందికే సీఎం కప్ పోటీలు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




కల్వకుర్తి డిసెంబర్ 20 (వుద యం ప్రతినిధి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు రాష్ట్రంలో సీఎం క పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదిగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు కల్వకుర్తి పట్టణంలో శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నార ఉమ్మడి జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ గా, బాబు లాల్ సెక్రటరీ మరియు కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,,, పర్వత రెడ్డి, వెల్దండ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్,, మ ట్ట వెంకటయ్య గౌడ్,, రమాకాంత్, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# కేటీఆర్ పై అక్రమ కేసులు అప్రజాస్వామ్యం

## సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : కేటీఆర్ పై అక్రమ కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేసిన కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం బనాయించడం తీవ్ర ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సాఫ్ట్వేర్ అభివృద్ధికి హైదరాబాద్ క్రీడల అభివృద్ధికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చిన కేటీఆర్ పై కేసు నమోదు తీవ్రంగాహేయమైన చర్య అన్నారు. సర్పంచ్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకుడు ధర్మారెడ్డి, జనార్ధన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రజా నిధుల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన శ్రీ నాగభూషణ విద్యార్థులు






బాసర డిసెంబర్ 20 (వుదయం ప్రతినిధి) సిఎం కప్ పోటీల్లో భాగంగా ఇటీవల నిర్మల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో యోగ సబ్ జూనియర్ విభాగంలో డి. అవినాష్ ఫస్ట్ ప్లేస్ రిథమిక్ సింగిల్ గోల్డ్ మోడల్ ఏం.చరణ్. 1%ర్% ప్లేస్ ఆర్టిస్టిక్ సింగిల్ యువరాజ్ ఆర్టిస్టిక్ సింగల్ లో సెకండ్ ప్లేస్ రితేష్ 2%అం% ప్లేస్ సి హెచ్.అవంతి రిథమిక సెకండ్ ప్లేస్ జూనియర్ విభాగంలో బి.సాయి ట్రెడిషనల్ లో 1%ర్% ప్లేస్ గోల్డ్ మెడల్ డబ్ల్యూ.సందేశ్ సెకండ్ ప్లేస్ జే.అనిల్ రిథమిక సెకండ్ ప్లేస్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి యోగ పోటీలకు ఎంపికైనట్లు శ్రీ నాగభూషణ విద్యాలయం ప్రిన్సిపాల్ బాబురావు సార్ యోగ మాస్టర్ మల్లేష్ తెలిపారు. జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పరుగు పందెంలో 200 మీటర్ల దూరంలో ఆర్. శ్రీనివాస్ 3 వ స్థానంలో, 400 మీటర్ల దూరంలో దగే రాజ్ 2 వ స్థానంలో, శిందే స్నేహ కబడ్డీ స్టేట్ లెవెల్ చాంపియన్ షిప్ కి ఎంపిక కావడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జే బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ సులోచన మరియు ఉపాధ్యాయులు, యోగ మాస్టర్ మల్లేష్, మరియు పీఈటీ నవీన్ లు ప్రత్యేకంగా అభినందించారు.

# కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం



వెల్దండ 20 డిసెంబర్ (వుద యం ప్రతినిధి) కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అను చిన్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసి అమిత్ షా డౌన్ డౌన్ అని నినాదాలు ఇచ్చారు అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అమీషా దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు కార్యక్రమంలో , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, పర్వత రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, నారాయణ, పుల్లయ్య, భరత్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు

# ఇరుముడితో శబరి కి బయలుదేరిన చల్లూరు స్వాములు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, డిసెంబర్ 20 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం చల్లూరు గ్రామం నుండి శుక్రవారం అయ్యప్ప మాల ధారణ భక్తులు ఇరుముడి కట్టుకుని శబరిమల బయలుదేరారు. అయ్యప్ప స్వాములు సత్యనారాయణ గురుస్వామి, వెంకటేష్ గురుస్వామి, సామల రమేష్ గురుస్వామి. బొంత సుధాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో శబరి యాత్ర కు బయలు దేరారు. ఈ సందర్భంగా ఆలయంలో ఇరుముడి కట్టుకొని ప్రదర్శనగా స్వామివారి నామస్మరణతో ప్రత్యేక వాహనంలో తరలి వెళ్లారు.

# బాసర అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



బాసర డిసెంబర్ 20 ( వుదయం ప్రతినిధి) నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం రోజున కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య గారు ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికి వీరి మనుమడు శ్రీ రామ దేవద్ర్ రెడ్డి కి ఆలయ స్థానచార్యుల చే అమ్మవారి సన్నిధిలో అక్షర శ్రీకారం నిర్వహింపచేసినారు అనంతరం అమ్మవారి గర్భాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు కుంకుమార్చన నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి వేద ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనము చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో గారు

పోలీస్ సిబ్బంది దేవస్థాన వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలి

## బిసి సంఘం మండల అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్





సంగెం డిసెంబర్20(వుదయం ప్రతినిధి): చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని సంగెం మండల బీసీ సంఘం అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో చిన్నపాక సుశీల యాకయ్య, చిన్న పక్క రాజు స్మారకార్థంగా వారి కుటుంబ సభ్యులు చిన్నపాక చంద్రకళ రాములు ఏర్పాటు చేసిన బ్యాట్మెంటన్ షటిల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ క్రీడా పోటీలను ప్రారంభించారు. అలాగే క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు. అనంతరం ఈ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి పొందిన వేల్పుల అఖిల్ యాదవ్, వర్కాల ప్రదీప్ టీం రెండోవ బహుమతి కొల్కనూరి రాజు భాష బోయిన మణికంఠ టీమును అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బోకే అందజేశారు. సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షులు అనిల్ యాదవ్ మాట్లాడుతూ మృతుల జ్ఞాపకార్థంగా క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తల్లితండ్రులు కూడా పిల్లలను కేవలం చదువులకే అంకితం చేస్తున్నారని, పిల్లలను క్రీడారంగల్లో కూడా రాణింపజేస్తే ఉద్యోగం, ఉపాధి వస్తాయన్నారు. చదువకే ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వకుండా క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. క్రీడల్లో కూడా విద్యార్థులకు గుర్తింపు వస్తుందని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని పోటీ తత్వం అనేది విద్యార్థుల్లో ఉండాలని సూచించారు. క్రీడల పట్ల దృష్టి పెట్టెందుకు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు ఆయా రంగంలో కూడా విద్యార్థులు రాణించాలని కోరారు. ఈ క్రీడా పోటీలు విజయవంతం కావడం కోసం కృషి చేసిన చిన్నపక రాకేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు శారద సంపత్, మదినేని రామ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దెబ్బేట సారంగపాణి, బీసీ నాయకులు దబ్బేట రాజు, నాయకులు, మహిళలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విత్తనాలు, పురుగుమందుల, చట్టాల పై డీలర్ల అవగాహన కలిగి ఉండాలి,

## డిప్లమో కోర్సులో నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడేలా కృషి చేయాలి

## డిప్లొమా కొర్సులు పూర్తి చేసిన డీలర్లకు అభినందనలు

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ డిసెంబర్20 (వుదయం ప్రతినిధి)శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో దేశీ శిక్షణలో భాగంగా డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న 79 మంది విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ..... డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్– దేశీ' పేరుతో అందించే ఈ కోర్సు కాల వ్యవధి ఒక ఏడాది. కేవలం డీలర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన కోర్సుకు. పంటలకు ఉపయోగించే ఎరువులు, చీడపీడల నివారణకు వాడే పురుగుమందులకు ప్రామాణికం ఏంటి, ఏ ప్రాతిపదికన వాటిని వినియోగించాలి, విక్రయించే డీలర్లకూ ఈ విషయంలో పూర్తి అవగాహన లేని పరిస్థితి. వీటన్నింటికి పరిష్కారంగా దిశగా దేశీ కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయించే డీలర్లకు వాటి అవసరం, వినియోగంపై శాస్త్రీయమైన అవగాహన కల్పించే లక్ష్యంతో డిప్లొమా కోర్సును కేంద్ర వ్యవసాయ శాఖ అందిస్తుందన్నారు. శిక్షణలో ముందుగా నేల రకాలు, వాటి స్వభావం, భూ సంరక్షణ వంటి అంశాలను డీలర్లకు వివరిస్తారు. సేంద్రీయ వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తారు. పరిశోధన కేంద్రాలు, ప్రయోగశాలలు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి డీలర్లకు శిక్షణ ఇస్తారన్నారు. రసాయనాల వాడకం వల్ల తలెత్తే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరిస్తారని తెలిపినారు . జిల్లాలో ఇప్పటి వరకూ 79 మంది డీలర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. కోర్సు వ్యయంలో సగం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా మిగతాది డీలర్లు భరించాల్సి ఉంటుంది. ఈ శిక్షణ వల్ల తమకు ఎంతగానో ప్రయోజనం ఉందని డీలర్లు చెబుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు చెప్పే విషయాలు అనుసరించటానికి అనువుగా ఉండటంతో తమ వద్దకు వచ్చే రైతులకు వివరిస్తామంటున్నారు. శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టా పొందిన డీలర్లను జిల్లా కలెక్టర్ అభినందించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 446 ఎరువుల డీలర్లు మరియు 556 పురుగుమందుల డీలర్లు ఉన్నారని తెలిపారు. విత్తనాల డీలర్లు రైతులతో అవినాభావ సంబంధాలు కలిగి ఉండి, రైతులకు ప్రయోజనాలు చేకూరేలా ఎరువు మందుల వాడకం, విత్తనాలు నూతన వ్యవసాయ పద్ధతులపై స్థానికంగా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, రైతులు వ్యవసాయంలో అధిక లాభాలు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగదీష్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు డిప్లమా కోర్సులు పూర్తి చేసుకున్న డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా ఇన్నారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి



జగిత్యాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20( వుదయం ):ఉమ్మడి కరీంనగర్, మెదక్, ని జామాబాద్, ఆదిలాబాద్ ఎన్నికల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ అధికార అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ ప్రధాన కార్యదర్శి సర్వ సతీశ్ కోశాధికారి గొల్లపల్లి మహేష్ గౌడ్ కోరారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి నిరుపేద వ్యవసాయ కుంటుంబంలో పుట్టి స్వయంకృషితో చదువుకుని ఉపాధ్యాయునిగా 1987 లో ప్రవేశించి ఉపాధ్యాయ సంఘంలో మండలస్థాయి నుండి జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో 37 సంవత్సరములు నాయకులు పని చేసిన అనుభవం తో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించి సమాజ హితం కోసం స్వచ్ఛంద కార్యక్రమలు చేసి నేడు పాత పెన్షన్ సాధన,ఉపాధ్యాయుల సమస్యల సాధన కొరకు నిబద్ధత తో పోటీ చేస్తున్న ఇన్నారెడ్డి గారిని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బోగ శ్రీనివాస్, జనార్ధన్, వంశీ,బండారి సతీశ్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

